వివేకానంద స్ఫూర్తితో మెలగాలి

- ఊరూరా విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

దేవరకద్ర రూరల్ : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్ : జిల్లా కేంద్రంలో వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీవైఎస్‌వో

జడ్చర్లటౌన్ : నివాళులర్పిస్తున్న నాయకులు

జడ్చర్లటౌన్/బాలానగర్/రాజాపూర్/మక్తల్‌టౌన్/దామరగిద్ద/కోయిలకొండ/మూసాపేట/కృష్ణ/నవాబ్‌పేట, జనవరి 12 : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం జడ్చర్లలో వేర్వేరుగా పలువురు నాయకులు ఆయనకు ఘన నివాళులర్పించారు. మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులోని వివేకానందుడి విగ్రహానికి జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్యతోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు, వాసవీక్లబ్ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే బాదేపల్లి సరస్వతీ శిశుమందిరం పాఠశాలలో వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలానగర్ మండలం ఉడిత్యాలలో గ్రామ పెద్దలు, ఛత్రపతి శివాజీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే రాజాపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో వివేకనందస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గాన్‌పల్లిలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వివేకనందస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మక్తల్ పట్టణంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి 150 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. దామరగిద్ద మండల కేంద్రంతోపాటు మల్‌రెడ్డిపల్లిలో వివేకానంద స్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. కోయిలకొండ మండలకేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అడ్డాకుల మండల కేంద్రంలోని వివేకానందుడి విగ్రహంతోపాటు, ఆయా గ్రామాల్లోని ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మూసాపేటలో శుక్రవారం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బస్టాండ్ ఆవరణలో పలువురు నాయకులు వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కృష్ణ మండల కేంద్రంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నవాబ్‌పేట మండల కేంద్రంతో పాటు మరికల్, చౌదూర్, కూచూర్, కారుకొండ గ్రామాల్లో శుక్రవారం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు.

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర రూరల్ (కౌకుంట్ల)/దేవరకద్ర, జనవరి 12 : స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. చిన్నచింతకుంట, కౌకుంట్ల మండల కేంద్రాలతోపాటు పలు గ్రామాల్లో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. చిన్నచింతకుంట మండలం నెల్లికొండిలో ఎమ్మెల్యే వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేవరకద్ర మండలంలోని గోపన్‌పల్లిలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గోపన్‌పల్లికి చెందిన సురేందర్‌రెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే ప్రారంభించారు.

యువతకు స్ఫూర్తి వివేకానందుడు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 12 : యువతకు స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకమని డీవైఎస్‌వో శ్రీనివాస్ అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శిక్షణ కేంద్రం ఇన్‌చార్జి విజయ్‌కుమార్, సిబ్బంది హరిప్రసాద్, కౌసల్య, విజయలక్ష్మి, ఖలీల్, ఇమ్రాన్, అజహర్ పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలుగా మారాలి

మరికల్, జనవరి 12 : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మరికల్ మండల కేంద్రంలోని యువక మండలి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి మాట్లాడుతూ యువకులు రక్తదానం చేసి ఇతరులకు ప్రాణదాతలుగా మారాలని పిలుపునిచ్చారు. అంతకుముందు యువక మండలి సభ్యులు స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం అప్పంపల్లికి చెందిన అనిల్‌కుమార్‌రెడ్డి, లావణ్య దంపతులు గతంలో పెండ్లి మండపంలో రక్తదానం చేసినందుకు గానూ వారిని ఘనంగా సన్మానించారు. ధన్వాడ మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్ గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్, కార్యదర్శి రాఘవేందర్ పాల్గొన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, జనవరి 12 : పట్టణంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మండలంలోని తాటికొండలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 20 మంది రక్తదానం చేసినట్లు సంఘం అధ్యక్షుడు నరేందర్ తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, సంఘం సభ్యులు ఉన్నారు.

మక్తల్, నర్వ మండలాల్లో..

నర్వ, జనవరి 12 : మండల కేంద్రంతోపాటు యాంకి, పెద్దకడ్మూర్, కల్వాల గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మక్తల్ మండలంలోని జక్లేర్‌లో లయన్స్ క్లబ్ మండలాధ్యక్షుడు అంబదాస్‌రావు ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో సర్పంచులు శశిరేఖ, సంధ్య, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్, జనవరి 12 : జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాల, వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల, ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలతోపాటు పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న వనపర్తి జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి

ఆలకు జెడ్పీ చైర్మన్ పరామర్శ

భూత్పూర్, జనవరి 12 : మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు ఆల శశివర్ధన్‌రెడ్డి గుండెపోటుతో మృతిచెందగా, శుక్రవారం వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి అన్నాసాగర్‌కు వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆల శశివర్ధన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, జనవరి 12 : మండలంలోని లక్ష్మీపల్లిలో శుక్రవారం బీఆర్‌ఎస్ కార్యకర్త చంద్రశేఖర్ అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రశేఖర్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఆల వెంట సర్పంచ్ కృష్ణారెడ్డి, నాయకులు రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మన్యంకొండ ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మిడ్జిల్, జనవరి 12 : మండలంలోని వస్పుల్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ కావలి రాములు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. అయన వెంట ఎంపీపీ సుదర్శన్, ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీవో అనురాధ ఉన్నారు.

ఓటరు జాబితాలో తప్పులు రానీయొద్దు

ఊట్కూర్, జనవరి 12 : ఓటరు జాబితాలో తప్పులు లేకుండా సవరించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక తాసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. డబుల్ ఎంట్రీ ఓటర్లను జాబితా నుంచి తొలగించాలన్నారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులకు కొత్తగా ఓటరు నమోదు చేయించాలని తెలిపారు. ఈనెల 20, 21 రెండు రోజుల స్పెషల్ క్యాంప్‌ను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం చిన్నపొర్ల, పెద్దపొర్ల గ్రామాల్లో నర్సరీలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శివ శ్రీనివాస్, డీటీ సురేశ్, ఎంపీడీవో రమేశ్‌కుమార్, ఆర్‌ఐలు శ్రావణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

మక్తల్ టౌన్, జనవరి 12 : 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం పేర్లను నమోదు చేసుకోవాలని ఆదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ సూచించారు. శుక్రవారం మక్తల్ తాసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ 2024 జనవరి 1వ తేదీ నాటికి 18ఏండ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 8వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సువర్ణరాజ్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

అమ్మవారికి బంగారు హారం వితరణ

మక్తల్ టౌన్, జనవరి 12 : పట్టణంలో ప్రసిద్ధిగాంచిన నల్లజానమ్మ అమ్మవారికి మక్తల్‌కు చెందిన న్యాయవాది తిమ్మన్న ముదిరాజ్ బంగారు హారాన్ని శుక్రవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.63వేల విలువ చేసే బంగారు హారాన్ని అందజేసినట్లు తెలిపారు. పూజారి నాగేందర్ తిమ్మన్న దంపతులను శాలువాతో సత్కరించారు.

కందులు@9,140

జడ్చర్ల, జనవరి 12 : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం కందులు, ధాన్యం, మొక్కజొన్న, వేరుశనగ, ఉలువలు, పత్తి, అమ్మకానికి వచ్చాయి. మార్కెట్‌కు 65క్వింటాళ్ల కందులు అమ్మకానికి రాగా దానికి క్వింటాకు గరిష్ఠంగా రూ.9,140ధర రాగా కనిష్ఠంగా రూ.8,489, మధ్యస్తంగా రూ.9,140ధర పలికింది. అదేవిధంగా 226క్వింటాళ్ల ఆర్‌ఎన్‌ఆర్ రకం ధాన్యం అమ్మకానికి రాగా దానికి క్వింటాకు గరిష్ఠంగా రూ.3,026ధర రాగా కనిష్ఠంగా రూ.2,607, మధ్యస్తంగా రూ.2,607ధర పలికింది. అదేవిధంగా మార్కెట్‌కు 79క్వింటాళ్ల మొక్కజొన్న అమ్మకానికి రాగా దానికి క్వింటాకు గరిష్ఠంగా రూ.2,295 ధర రాగా కనిష్ఠంగా రూ.2,160, మధ్యస్తంగా రూ.2,160ధర పలికింది. అదేవిధంగా మార్కెట్‌కు 42క్వింటాళ్ల హంసధాన్యం అమ్మకానికి రాగా దానికి క్వింటాకు గరిష్ఠంగా రూ.2,010ధర పలికింది. అదేవిధంగా మార్కెట్‌కు 2,690క్వింటాళ్ల వేరుశనగ అమ్మకానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.8,081ధర పలికింది.

హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి

బాలానగర్, జనవరి 12 : హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు, గ్రామ పెద్దలు అన్నారు. అయోధ్య శ్రీరామ మందిరం ప్రతిష్ఠాపన నిర్మాణంలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం అయోధ్య తీర్థక్షేత్ర పూజిత అక్షింతలను, కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు.

స్థాయి మరిచి మాట్లాడితే సహించేది లేదు

హన్వాడ, జనవరి 12 : కాంగ్రెస్ నాయకులు కొందరు స్థాయి మరిచి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను విమర్శిస్తే సహించేది లేదని బీఆర్‌ఎస్ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కారుణాకర్‌గౌడ్, ఎంపీపీ బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు సురేందర్‌రెడ్డికి రాజకీయ బిక్షపెట్టింది శ్రీనివాస్‌గౌడ్ అనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తే సహకరిస్తాం తప్పా ఇష్టానుసారంగా వ్యక్తిగత జీవితంపై మాట్లాడడం సరికాదన్నారు. సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, ఎంపీటీసీ శేఖర్, సింగిల్ విండో వైస్‌చైర్మన్ కృష్ణయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ నాగన్న, మాజీ జెడ్పీటీసీ నరేందర్, నాయకులు పాల్గొన్నారు.

పండుగకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి

మక్తల్ టౌన్/నర్వ, జనవరి 12 : సంక్రాంతి పండుగ సందర్భంగా ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మక్తల్ సీఐ రాంలాల్, నర్వ ఎస్సై కురుమయ్య ఆయా మండల ప్రజలకు సూచించారు. శుక్రవారం మక్తల్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రాంలాల్, నర్వ పోలీస్‌స్టేషన్‌లో వేర్వేరుగా విలేకరులతో మాట్లాడారు. పండుగ నేపథ్యంలో సొంతూర్లకు, ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు ఇంట్లో నగదు, నగలు ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పక్కల వారికి, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కాలనీలు, గ్రామాల్లో ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలు, చోరీలను నివారించే వీలుంటుందని చెప్పారు.

జాతీయస్థాయి టోర్నీకి విద్యార్థి ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 12 : మధ్యప్రదేశ్‌లో ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి అండర్-17 హ్యాండ్‌బాల్ టోర్నీలో పాల్గొనే తెలంగాణ బాలుర జట్టుకు జిల్లా కేంద్రంలోని మౌంట్‌బాసిల్ విద్యార్థి మహ్మద్ సాద్ మహమూద్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ సురేశ్‌రెడ్డి విద్యార్థిని అభినందించారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, జనవరి 12 : ప్రజా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి వీసీ ద్వారా తాసీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ మాట్లాడారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఆన్‌లైన్‌లో 570 పెండింగ్‌లో ఉన్నాయని, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను వెంటనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణితోపాటు సీఎం ప్రజావాణి కార్యక్రమాల్లో ఫిర్యాదులపై అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. డబుల్‌బెడ్రూం ఇండ్లకు సంబంధించి లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల ఉత్తర్వుల కాపీలను ఇవ్వాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఫిర్యాదులకు సంబంధించి నివేదికలు పంపించాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి చేసి, దరఖాస్తులన్నింటినీ భద్రపర్చాలన్నారు. వీసీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, సర్వే ల్యాండ్ రికార్డుల ఏడీ కిషన్‌రావు, హౌసింగ్ ఈఈ భాస్కర్ పాల్గొన్నారు.

త్వరలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం

- నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష

మక్తల్ టౌన్, జనవరి 12 : మక్తల్‌కు నూతనంగా మంజూరైన డిగ్రీ కళాశాలలో తరగతులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం కలెక్టర్, ఎమ్మెల్యే శ్రీహరి అధికారులతో కలిసి మినీ స్టేడియం భవన సముదాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల మంజూరైనప్పటికీ భవన సముదాయం లేకపోవడంతో తరగతులు ప్రారంభించలేదన్నారు. స్టేడియంగ్రౌండ్‌లోని భవన సముదాయంలో అన్ని వసతులతో ఏర్పాటు చేసి తరగతులను ప్రారంభిస్తామన్నారు. అనంతరం ప్రభుత్వ దవాఖానను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

గ్రామాల్లో సందడిగా క్రీడాపోటీలు

నవాబ్‌పేట, జనవరి 12 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని కొల్లూరు, తిమ్మయ్యపల్లి, చౌదూర్, కేశవరావుపల్లి గ్రామాల్లో శుక్రవారం వివిధ రకాల టోర్నీలను ప్రారంభించారు. కూచూర్‌లో శుక్రవారం మండల స్థాయి వాలీబాల్ టోర్నీ ప్రారంభమైంది. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సౌజన్యరఘు, యాదమ్మరాములు, వెంకటయ్య, రజినిరమేశ్, లక్ష్మమ్మ, నాయకులు నాగిరెడ్డి, సంజీవరెడ్డి, భోజయ్యచారి, రవి, అమీర్, షబ్బీర్, అమరేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★శ్రీరామ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 244 గజాల E/P, 33 ఫీట్ల రోడ్డు ఉన్న 1 ప్లాటు మరియు ఆదర్శనగర్ కాలనీ, క్రిష్టియన్‌పల్లిలో 200 గజాల W/P, 2 ప్లాట్లు 30 ఫీట్ల రోడ్డుకు కలవు సంప్ర॥
9010200425, 9490054541
NT- MBNR

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT- 320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314492

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

రాజాపూర్/మిడ్జిల్, జనవరి 12 : గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుశీల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండల సర్వసభ్య సమావేశంలో ముందుగా వివిధ శాఖల అధికారులు మూడు నెలల్లో మండలంలో చేసిన అభివృద్ధి ప్రగతి నివేదికను చదివి వినిపించారు. మండలంలోని పలుగ్రామాల్లో విద్యుత్ సమస్య, మిషన్‌భగీరథ వాటర్ సమస్యలు పరిష్కరించాలని సర్పంచులు సమస్యలను లేవనెత్తారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. మండలంలోని ఆయా గ్రామాల వెలసిన లేఅవుట్లకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకోవాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. మిడ్జిల్ మండలం మున్ననూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఎంపీఎల్ క్రికెట్ పోటీలను శుక్రవారం ఎమ్మెల్యే అనురుధ్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని వా టిని సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుశీల, వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎంపీవో వెంకట్రాములు, వివిధ శాఖ ల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

దేవరకద్ర రూరల్ (చిన్నచింతకుంట): జనవరి 12 : క్రీడలతో మానసికోల్లాసంతోపాటు స్నేహభావం పెంపొందుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నచింతకుంట మండలం నెల్లికొండిలో రాహుల్‌రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వాహకులు ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఐఏపీటీలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

మహబూబ్‌నగర్, జనవరి 12 : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టీచర్స్(ఐఏపీటీ)కాన్పూర్ వారు నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఐఏపీటీ వారు ప్రకటించిన 312 సెలెక్షన్స్‌లో శ్రీచైతన్య విద్యార్థులు 132 మంది ఎంపిక కావడంపై శ్రీచైతన్య విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన వారిలో కృష్ణ ప్రియ, దీక్షిత, నందిని, ఉమేష్‌సాయి చంద్ర తదితరున్నారు.

పీయూ పీజీ ప్రిన్సిపాల్‌కు అరుదైన గౌరవం

మహబూబ్‌నగర్, జనవరి 12 : కేంద్ర ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక రంగానికి చెందిన డీఎస్‌టీ-సెర్బ్ (సైన్స్ అండ్ ఇంజినీరింగ్) వారు ప్రతి యేటా అందించే టెర్‌టీచర్ అసోసియేషన్‌షిప్ ఫర్ రీసెర్చ్ ఎక్సలెన్స్ పెలోషిప్‌కి కెమిస్ట్రీ విభాగాధిపతి, యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా చంద్రకిరణ్‌ను వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ అభినందించారు.

ఖేలో ఇండియాకు విద్యార్థి ఎంపిక

ధన్వాడ, జనవరి 12 : ధన్వాడ కేజీబీవీలో ఇంటర్ చదువుతున్న నాగలక్ష్మి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఖేలో ఇండియా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గంగమ్మ తెలిపారు. ఈనెల 19 నుంచి 30వ తేదీ వరకు తమిళనాడులోని చెన్నై పట్టణంలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

- కేసు నమోదు

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), జనవరి 12 : అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. చిన్నచింతకుంట మండలం పల్లమర్రికి చెందిన కుమార్, కురుమూర్తికి చెందిన రెండు ట్రాక్టర్లు, అలాగే ముచ్చింతలకు చెందిన రవికి చెందిన ట్రాక్టర్ శుక్రవారం ఊకచెట్టు వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా చిన్నచింతకుంట మండలం అల్లీపూర్‌లో కొందరు వ్యక్తులు కోడి పందేలు ఆడుతుండగా దాడులు నిర్వహించి బోయ శేఖర్, గోపన్‌పేటకు చెందిన శివను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ప్రభుత్వ దవాఖానలో మెరుగైన సేవలు

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

ల్యాప్రోస్కోపిక్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, జనవరి 12 : ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా ప్రభుత్వ దవాఖానలో లాప్రోస్కోపిక్ యూనిట్‌ను కలెక్టర్ శ్రీహర్షతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వవైద్యంపై నమ్మకంతో దవాఖానకు వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తున్నదన్నారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టుకే రన్ ప్రారంభం..

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టు కే రన్‌ను జెండా ఊపి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్‌ఘనీ, కౌన్సిలర్ సలీం, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్సింహులు, పీఈటీలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి

మహబూబ్‌నగర్, జనవరి 12 : 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో 7,1వ స్థాయి సంఘం ప్రణాళిక, ఆర్థిక విధానాలపై నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న పనుల్లో వేగం పెంచాలన్నారు. అంతకుముందు 6వ స్థాయి సంఘం సమావేశం సీఈవో కార్యాలయంలో జర్పుల కల్యాణి అధ్యక్షతన నిర్వహించారు. కార్పొరేషన్ రుణాలు, కార్పొరేట్ విద్యా తదితర అంశాలపై చర్చించారు. సమావేశాల్లో జెడ్పీ సీఈవో జ్యోతి, డిప్యూటీ సీఈవో మున్నీ, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

మహబూబ్‌నగర్/ఊట్కూర్, జనవరి 12 : జేపీఎన్‌సీఈ, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వేర్వేరుగా శుక్రవారం జిల్లా కేంద్రంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు మహిళలు, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. ప్రతిభకనబర్చిన వారికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు. జేపీఎన్‌సీఈ కళాశాల చైర్మన్ కేఎస్ రవికుమార్ బోగీ మంటలను అంటించారు. అలాగే స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి ముందస్తు వేడుకల్లో భాగంగా ఊట్కూర్ మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ఎంపీటీసీ రాధ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయ ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన నాగవేణికి ప్రథమ, శిరీషకు ద్వితీయ బహుమతిని నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, వీహెచ్‌పీ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు విగ్నేశ్, అవినాష్, వెంకటప్ప, చిన్నహన్మంతు, వెంకటేశ్‌గౌడ్ ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

జడ్చర్లటౌన్, జనవరి 12 : జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి స్టేజీ వద్ద జాతీయరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డబ్లుకుమార్(19) జిల్లా సర్కారు దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ రమేశ్‌బాబు తెలిపారు. బీహార్ రాష్ర్టానికి చెందిన డబ్లుకుమార్ గొల్లపల్లి గ్రామ శివారులోని సూర్య కేబుల్ కంపెనీలో పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి కంపెనీ నుంచి మాచారం గ్రామం వైపు బైక్‌పై తన మిత్రుడు బీట్‌కుమార్‌తో కలిసి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గుర్తించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జిల్లా సర్కారు దవాఖానకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ డబ్లుకుమార్ మృతిచెందగా, బీట్‌కుమార్ చికిత్స పొందుతున్నాడు.

దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పూర్తి

బాలానగర్, జనవరి 12 : ప్రభుత్వం అమలు చేసేందుకు స్వీకరించిన ఆరు గ్యారెంటీల దరఖాస్తుల ఆన్‌లైన్ ఎంట్రీ నమోదును శుక్రవారం పూర్తి చేసినట్లు ఎంపీడీవో కృష్ణారావు, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని 37 గ్రామ పంచాయతీల్లో సుమారు 11,986 దరఖాస్తులు రావడంతో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ముగించినట్లు వారు పేర్కొన్నారు.

రేపు ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు

నర్వ, జనవరి 12 : సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 14న నర్వ మండలం లంకాలలో ట్రాక్టర్ యూనియన్ సంస్థ ఆధ్వర్యంలో ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు శుక్రవారం పేర్కొన్నారు. వివరాలకు 9441727008 సంప్రదించాలని కోరారు.